# INTERNATIONAL INDIAN SCHOOL,DAMMAM

## Summative Assessment - 1 ( SEP - 2015 )

**SUB - TELUGU, CLASS - VIII** **Time : 3 : hours**
**Marks : 90**

---

Write all the answers in answer sheet.

**A) ఈ క్రింది పదములకు వ్యతిరేకపదములు వ్రాయుము.** ( Any 6 ) 6m

1) కార్యం x 2) స్నేహితుడు x 3) సుగుణం x 4) ప్రధానం x

5) సుమతి x 6) ఉపాయం x 7) సహాయం x 8) స్వేచ్ఛ x

**B) ఈ క్రింది పదములకు అర్ధములను వ్రాయుము.** ( Any 6) 6m

1) హాయిగ = 2) తడవు = 3) వాడ = 4) జగడం =

5) గరిక = 6) ఉచ్చు = 7) తంతి = 8) దిక్కు =

**C) ఈ క్రింది పదములకు పర్యావాచ పదములు వ్రాయుము.** ( Any 6) 6m

1) పాలు = 2) తాటేలు = 3) నీరము = 4) గొడ్డు గోదలు =

5) మాట = 6) జింక = 7) జాబు = 8) సంపద =

**D) ఈక్రింది పదాలను సొంతవాక్యములలో ఉపయోగించుము.** ( Any 4 ) 4m

1) హితం 2) జరుగుబాటు 3) ఉపాయం

4) అనుమానం 5) చటుక్కున 6) విషయంగాలికొదిలి

**E) ఈ క్రింది పదములకు విగ్రహవాక్యములు వ్రాయుము.** ( Any 6) 6m

1) రాజభవనము 2) పాతసంగతులు 3) ధర్మపథము 4) రేయ్యాపగలు

5) మణిపూసలు 6) పెద్దకొడుకు 7) అంత:పురస్త్రీలు 8) రాజకుమారుడు

**F) ఈ క్రింది పదములను విడదీసి సంధి పేరు వ్రాయుము.** ( Any 5) 5m

1) మీరిక్కడ 2) ఒరులేయవి 3) పర్వతమన్న

4) ఇప్పుడెందుకు 5) ప్రక్కనున్న 6) నాలుగాకులు

G) ఈ క్రింది పదములను కలిపి వ్రాయుము. ( Any 5) 5m

1) కావలసిన + అంత  2) తడవు +ఓర్వక  3) కార్యము + ఎల్ల

4) తీర్థము + ఆడి  5) విశ్వధ + అభిరామ  6) ఏమి + అనుకొనెను

H) ఈ క్రింది ఇచ్చిన మాటలలో సరళాలతో మొదలైన మాటల్ని గుర్తించండి. 2 1/2m

బలం , గొప్ప , కార్యము , దానము , కలము , డబ్బు ,

గీత , డేగ , తళుకు , దళం , బావి , జలగ , దారి

I) ఈ క్రింది పదములకు సరియైన అర్థాలను గుర్తించుము. 2m

1) తనువు

ఎ) ఆహార  బి) శరీరం

2) అపాయం

ఎ) ప్రమాదం  బి) అప్రమాదం

3) చటుక్కున

ఎ) ఆలస్యంగా  బి) శీఘ్రముగా

4) హితం

ఎ) కీడు  బి) మేలు

J) ఈ క్రింది వాక్యంలో పరుషాలను గీత గీసి గుర్తించుము. 2m

కష్టపడి చదివితే ఫలితం తప్పక ఉంటుంది.

K) ఈక్రింది యిచ్చిన అచ్చులలో హ్రస్వములను, దీర్ఘములను వేరు వేరుగా వ్రాయుము.

ఏ ఒ ఋ ఆ ఈ ఉ ఔ అ ఇ ఊ ఎ  2 1/2m

L) ఈ క్రింది ఇచ్చిన మాటలలో ఉష్మాలను గుర్తించండి. 1 1/2m

తేజస్సు , విశ్వాసము , భాషితము , హితము , పుష్యము

M) ఈ క్రింది ఇచ్చిన మాటలలో అంతస్థాలతో మొదలైన మాటల్ని గుర్తించండి. 2m

రమ , సగము , వటము , హలము , లవణము ,షరాయి , అంపము ,

నగలు , యంత్రము , అరక , వరద , లలన , జాలరి , లత

**N) ఈ క్రింది మాటల్ని అర్థాలను జతపరచండి.** 2 1/2m

| | |
|---|---|
| 1) విశేషణం | a) కలకత్తా |
| 2) క్రియ | b) ఆమె |
| 3) సర్వనామం | c) ఔనా! |
| 4) అవ్యయం | d) పాడుట |
| 5) నామవాచకం | e) తియ్యగా |

**O) ఈక్రింది సామన్య వాక్యాలను కలిపి వ్రాయండి.** 2 1/2m

1) గౌతమి బాగా పాడింది. గౌతమి అందరి మన్ననలు పొందింది.

2) అతడు నటుడు. అతడు రచయిత.

3) మాధవి బాగా చదివింది. మాధవి ఎక్కువ మార్కులు తెచ్చుకున్నది.

4) వైష్ణవి పుస్తకం చదివింది. వైష్ణవి నిద్రపోయింది.

5) రవి అన్నం తిన్నాడు. రవి బడికి వచ్చాడు.

**P) వర్గాక్షరాలను వ్రాయండి.** 4m

క - ______________________

చ - ______________________

ట - ______________________

త - ______________________

**Q) ఈక్రింది ఖాళీలను పూరించండి.** 2 1/2m

1) పనిని తెలిపేమాట __________

2) పేరుకు బదులుగా వాడేది ____________

3) పేరును తెలిపే పదం ______________

4) నామవాచకానికి,లేదా సర్వనామానికి తెలిపే గుణం ______________

5) లింగ,వచనం,విభక్తులు వల్ల మారనిది ______________

**R) ఈక్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యములో సమాధానము వ్రాయుము.** 6m

1) తిక్కన బిరుదములేవి?

2) ఉత్తరం ఎవరు ఎవరికి వ్రాయమన్నారు ?

3) సుమతీ శతకం రచయిత ఎవరు ?

4) కాకి, ఎలుక, తాబేలు స్నేహితులు వాటి నివాసాలేవి?

5) తెలుగు భాషలోని అక్షరాలను ఎన్ని విధాలుగా విభజించారు?

6) జారినగుండె పాఠ్యబాగం ఏకధనుండి తీసుకొనబడినది?

**S) ఈక్రింది ప్రశ్నలలో ఏవైన నాలుగు ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.** 12m

1) ప్రజలు గ్రామం వదిలి ఎందుకు వెళ్ళారు?

2) ఇతరులకు బాధ పెట్టేలా మాట్లాడ కూడదు. ఎందుకు ?

3) స్నేహబంధము కథలోని జంతువులేవి? వాటి పేర్లను వ్రాయుము?

4) జారిన గుండె పాఠ్యబాగము యొక్క రచయత గురించి వ్రాయండి.

5) ఇంట్లో తమ వాళ్ళెవరు లేకుండా ఉంటే ముసలి తల్లిదండ్రుల బాధ ఎలా ఉంటుంది?

6) కథలో ఎవరు ఏసంధర్బములో త్యాగము చేశారు?

**T) ఈ క్రింది గద్యాంశమును చదివి దాని క్రింద యిచ్చిన ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.**

పూర్వం నల్లమల అడవులలో ఒక అడవి ఉంది.అక్కడ కొంతమంది పిల్లలు ఉన్నారు.వారందరికి గురువులు చక్కగా పాఠాలు చెప్పుతారు.గురువు గారు పద్యాలు చదువుతున్నా, పాటలు పాడుతున్నా అందరు ఆలకించెవారు.కాని పిల్లల అల్లరి చేష్టలు బాగా పెరిగిపోయాయి.తరగతిలో గంతులు వేయటం, అరవటం చాలా ఎక్కువగా చేసెవారు.అడవిలోని ప్రవర్తించేవారు.కాని గురువు గారు వారిపై కోపగించుకునేవారు కాదు.ఆ బడి చూట్టూ ఎన్నోచెట్లుఉన్నాయి.ఆ చెట్లపై కోతులు ఉన్నాయి . అవన్నీ తరగతి చూట్టూ ఉండేవి.ఒకసారి వాటికి చదువుకోవాలనే ఆసక్తి కలిగినది.ఇంకేముంది మరుసటి రోజు గురువుగారు పిల్లలందరకు పాఠాలు చెప్పాడానికిని తరగతిలోనికి వచ్చారు.హాజరు వేస్తున్నారు. పిల్లలంతా పెద్దగోల చేస్తున్నారు.అదే సమయములో కోతులు తరగతిలోనికి ప్రవేశించాయి.పిల్లల అల్లరిని చూసి కోతులు ఆశ్చర్యపోయాయి.తామే అల్లరి పనులు చేస్తామని ప్రజలంతా అనుకుంటారు.ఈ పిల్లలు మాకంటే బాగా అల్లరి చేస్తున్నారు. వీరి చేష్టలు మమ్ములను మించిపోయాయి.అని అనుకున్నాయి.

అందులో ఒక పెద్ద కోతి నమస్కారము గురువుగారు అని అంటూ బల్లపై ఎగిరికూర్చుంది. మిగతా కోతులు అన్నిపిల్లల ప్రక్కన చేరాయి.వేంటనే గురువుగారు తేరుకొని మీరు ఎందుకు వచ్చారు! ఏమి కావాలి?పండ్లు కావాలా?కొబ్బరిచిప్పలు కావాలా? అని అడిగారు. వేటనే ఆ పెద్దకోతి లేదండి! మాకు చదువులు కావాలి.అల్లరి పనులు మానేసె చదువులు మాకు

నేర్పాలి. అలా చేస్తే మీకు జామకయలు,తేనె తెచ్చి గురు దక్షిణగా ఇస్తాము.అంతే కాదు గుళ్ళోనుండి కొబ్బరి చిప్పలు తెచ్చి యిస్తాము.బయట విన్యాసాలు చేసి డబ్బు తెస్తాము అని పలికినది. అది విన్న గురువు గారికి ఆనందము కలిగినది.ఈలోగా పిల్లలు తమతో కూర్చున్న కోతులతోకలసి మరింత అల్లరి చేస్తున్నారు.ఇది గమనించిన గురువు గారు వీళ్ళకుపశువులు, పక్షులు పాత్రలతో కూడిన పంచతంత్ర కధలు చెప్తాను. వీళ్ళలో మార్పును తెస్తాను. అని అనుకున్నాడు .అనుకున్నట్లుగానే కొంతకాలానికి పిల్లలు మారారు. కోతులు బుద్ధిమంతులుగా మారాయి. చక్కని చదువులు చదువుకున్నారు.అల్లరి పనులు మాని కోతులు, పిల్లలు అందరికి ఆదర్శంగా నిలిచారు.

**ఈ క్రింది ఖాళీలను పూరింపుము.** 4m

1) చెట్లపై ______________ ఉన్నాయి .

2) గురువు గారు ___________ చదువుతున్నా, __________ పాడుతున్నా అందరు ఆలకించెవారు.

3) ఒక పెద్ద కోతి ______________ అని అంటూ బల్లపై ఎగిరికూర్చుంది.

4) పిల్లల అల్లరిని చూసి కోతులు ________________.

**ఈక్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

1) అడవి ఎక్కడ ఉంది? 1m

2) బడి చూట్టూ ఏమున్నాయి? 1m

3) కోతులు తరగతిలోని పిల్లలని చూసి ఏమనుకున్నాయి ? 2m

4) పెద్దకోతి చదువు చెప్పినందుకు గురువుగారికి ఏమేమి తెచ్చి ఇస్తానన్నది ? 2m